ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

అశ్వారావుపేట, మే 31: ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. పట్టణానికి చెందిన రామకృష్ణ, రమణ కలిసి మండలంలోని అనంతారం వాగు నుంచి శుక్రవారం ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అనుమతి లేకుండా తరలిస్తున్నారు. పండువారిగూడెం గ్రామ సమీపంలో వీటిని ఎస్సై శ్రీరాముల శ్రీను అడ్డుకుని సీజ్ చేశారు. వాటిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

లక్ష్మీదేవిపల్లి మండలంలోరెండు..

లక్ష్మీదేవిపల్లి, మే 31: రిజర్వు ఫారెస్టులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను అటవీ అధికారులు సీజ్ చేశారు. మండలంలోని గట్టుమల్ల రిజర్వు ఫారెస్టులో గుట్టుచప్పుడు కాకుండా ఇసుక రవాణా చేస్తున్న వీటిని అధికారులు శుక్రవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేవని అన్నారు. ఎఫ్ఎస్‌వో క్రాంతికుమార్, ఎఫ్‌బీవో రాంబాబు పాల్గొన్నారు.

దమ్మపేట మండలంలో ఒకటి..

దమ్మపేట, మే 31: మండలంలోని మల్లిపూల వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరును పెట్రోలింగ్ చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి శుక్రవారం పట్టుకున్నారు. దానిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదైంది.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

పాల్వంచ రూరల్, మే 31: మండలంలోని జగన్నాథపురం శివారులో పేకాట స్థావరంపై పోలీసులు శుక్రవారం దాడి చేశారు. ఈ ఘటనలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. జగన్నాథపురం శివారులో కొందరు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురిలో చందూలాల్, బాబూరావు అనే ఇద్దరు పోలీసులకు పట్టుబడ్డారు. ఐదుగురు పారిపోయారు. వారి వద్ద నుంచి రూ.3,400 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పరారైన ఐదుగురి కోసం గాలిస్తున్నారు.

వడదెబ్బతో వృద్ధుడు మృతి

చంద్రుగొండ, మే 31: వడదెబ్బతో వృద్ధుడు మృతిచెందాడు. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాలు.. రామవరం ఏరియా గరిమెళ్లపాడు గ్రామస్తుడు కర్రి పాపారావు(56)కు భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు. అతడు కొన్నేండ్లుగా కుటుంబానికి దూరంగా ఉంటూ ఒంటరిగా జీవిస్తున్నాడు. అతడు గురువారం చంద్రుగొండకు వచ్చాడు. శుక్రవారం ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బ తగలడంతో బస్టాండ్ పక్కనగల చెరువు కట్టపై పడి ప్రాణాలొదిలాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసును ఎస్సై మాచినేని రవి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

సెకండ్ షిఫ్ట్‌లో క్యాంటీన్ సేవలు అందించాలి

మణుగూరు టౌన్, మే 31: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కొండాపురం భూగర్భ గనిలో సెకండ్ షిఫ్ట్ సమయంలో కార్మిక వర్గానికి క్యాంటీన్ సేవలు అందించాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాయకులు నాగెల్లి, యూనియన్ నాయకులు శుక్రవారం ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మీపతిగౌడ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొండాపురం గనికి మొదటి షిఫ్ట్‌లో మాత్రమే ప్లీడర్ క్యాంటీన్ ద్వారా అల్పాహార సేవలు అందుతున్నాయని, కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని యాజమాన్యం మొదటి షిఫ్ట్ తరహాలో సెకండ్ షిఫ్ట్‌లో ప్లీడర్ క్యాంటీన్ ద్వారా అల్పాహారం సౌకర్యాన్ని అందించాలని కోరారు. నాయకులు నాగెల్లి, బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, ఎర్రపు వినయ్ కుమార్, దాసుమల్ల ప్రవీణ్‌కుమార్, ఇమ్రాన్ ఉన్నారు.

'ఉద్యమంలో సీపీఐది కీలక పాత్ర'

మణుగూరు టౌన్, మే 31: ప్రత్యేక రాష్ట్ర సాధనలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కీలక పాత్ర పోషించామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్య అన్నారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజల వెనుకబాటుతనాన్ని గుర్తించి వారికి న్యాయం చేసేందుకు పార్టీ నిర్విరామ కృషి చేసిందని గుర్తు చేశారు. తాను కూడా రాష్ట్ర సాధన కోసం అనుబంధ సంఘాలను కలుపుకుని సుమారు 580 కిలోమీటర్లు పాదయాత్ర చేశానన్నారు. ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు చేస్తే ప్రశ్నించడంలో సీపీఐ పార్టీ ముందుంటుందన్నారు. ఉద్యమ కారులను గుర్తించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, దుర్గ్యాల సుధాకర్, లక్ష్మీనారాయణ, సర్వర్, కుటుంబరావు ఉన్నారు.

పొగాకు.. ఆరోగ్యానికి పెనుముప్పు

జూలూరుపాడు/ పాల్వంచ రూరల్/ లక్ష్మీదేవిపల్లి, మే 31: పొగాకు ఆరోగ్యానికి పెనుముప్పును తెచ్చిపెడుతుందని వైద్యులు పేర్కొన్నారు. పొగాకు కారకాల వల్ల వాటిని వినియోగించే వారు అనారోగ్యం పాలవుతారని, క్యాన్సర్‌తోపాటు అనేక ప్రమాదకర వ్యాధుల భారిన పడతారని స్పష్టం చేశారు. ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం సందర్భంగా జూలూరుపాడు, రేగళ్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో శుక్రవారం ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేగళ్లలో డీఎంహెచ్‌వో శిరీష మాట్లాడుతూ.. పొగను తాగడం, పీల్చడం ఆరోగ్యానికి ప్రమాదకరమని అన్నారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే, పాల్వంచ రూరల్ మండలం లక్ష్మీదేవిపల్లి సోషల్ వెల్ఫేర్ కళాశాలలో కూడా టొబాకో డే పై అవగాహన సదస్సు నిర్వహించారు.

చంద్రుగొండ, మే 31: ధూమపానం నిరోధక దినోత్సవం సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం చంద్రుగొండలో ర్యాలీ నిర్వహించారు. పొగాకు వాడకానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. హోమియోపతి డాక్టర్ ప్రవీణ్, వైద్య సిబ్బంది లక్ష్మి, రమ్యశ్రీ, ఇమామ్, పద్మ, శ్రీనివాస్, జ్యోతి, అక్కులయ్య

ఉపాధి కూలీల వేతనం పెంచాలి

ఇల్లెందు రూరల్, మే 31: ఉపాధి హామీ కూలీలకు వేతనం పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని స్టడిపిట్ పంచాయతీలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను శుక్రవారం కలుసుకున్నారు. సమస్యలను తెలుసుకున్నారు. వేతనం పెంచాలని ప్రభుత్వాన్ని తమ సంఘం డిమాండ్ చేస్తున్నదని అన్నారు. నాయకులు రాందాస్, శ్రీదేవి, లక్ష్మి, కుమారి, చిన్న, నిరోష, భద్రమ్మ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

BUSINESS OFFER

★ ఇన్సూరెన్స్ రంగంలో గొప్ప బిజినెస్ అవకాశం మీరు ఖమ్మం, కొత్తగూడెం వారా ? మీరు నిరుద్యోగులా / గృహిణి / రిటైర్డ్‌ఎంప్లాయ్ / వ్యాపార / రియల్‌ఎస్టేట్ / చిట్ / పోస్టల్ ఏజెంట్స్ / డాక్టర్ / చార్టెడ్ అకౌంటెంట్ / టాక్స్ కన్సల్టెంట్ / బ్యూటిషియన్ ఎవరైనా, ఎటువంటి పెట్టుబడి లేకుండా బిజినెస్ చేయాలని ఆసక్తికలిగి లీడర్ / ఏజెంట్ & పార్టనర్‌గా ఎదగాలని అనుకుంటే ఈ అవకాశం మీ కొరకే. సంప్ర : 7780662996

NTKMM-

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-327724-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చలదా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏవైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఐసీడీఎస్‌లో ఇష్టారాజ్యం!

'మొక్కుబడి విధులు'గా భావిస్తున్న 'భద్రాద్రి' సీడీపీవోలు

నెలల తరబడి ఆఫీసుల మొఖం చూడని అధికారులు

ఉన్నతాధికారులొచ్చే సమాచారం తెలుసుకొని విధులకు..

భద్రాద్రి కొత్తగూడెం, మే 31 (నమస్తే తెలంగాణ): భద్రాద్రి జిల్లా ఐసీడీఎస్‌లో ఇష్టారాజ్యం కొనసాగుతోంది. కొన్ని ప్రాజెక్టుల్లో కొందరు సీడీపీవోలు తమ ఉద్యోగ బాధ్యతలను మొక్కుబడిగా భావిస్తున్నట్లుగా కన్పిస్తోంది. ఎందుకంటే నెలల తరబడి వారు తమ కార్యాలయాల మొఖాలు చూడకపోవడం, ఒకవేళ ఉన్నతాధికారులెవరైనా పరిశీలనకు వస్తే ముందుగానే సమాచారం తెలుసుకొని ఆ రోజు విధులకు వెళ్లడం వంటివి నిత్యకృత్యమవుతున్నాయి. అయితే కొన్ని చోట్ల ఈ అంశాలు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినా వారు కాస్త మెతక వైఖరితో ఉంటుండడంతో సీడీపీవోల్లో ధైర్యం పెరిగినట్లుగా కన్పిస్తోంది. ముఖ్యంగా దుమ్ముగూడెం, దమ్మపేట ఐసీడీఎస్ అధికారులు తీరు పలు విమర్శలకు తావిస్తోంది. ఇక్కడ 'కేంద్రాలు పనిచేస్తున్నాయి. పిల్లలకు, తల్లులకు ఫీడింగ్ అందుతోంది. సూపర్‌వైజర్లు ఎలాగూ తనిఖీలు చేస్తున్నారు. ఇక ఉన్నతాధికారులు వస్తే ఏంటి? రాకపోతే ఏంటి?' అన్నట్లుగా ఉంటోంది ఇక్కడి వ్యవహారం.దీంతో వారు నెలలు తరబడి కార్యాలయాలకు డుమ్మా కొడుతున్నారు.

పాతుకుపోవడంతో పెరిగిన ధీమా..

అయితే ఇక్కడి అధికారులు ఎంతో కాలంగా స్థానికంగా పాతుకుపోవడంతో వారిలో ధీమా బాగా పెరిగింది. 'చాలాకాలంగా ఇక్కడే పనిచేస్తున్నాం. అధికారులు, ఉద్యోగులు అందరూ పరిచయస్తులే. అయినా మనల్ని ఎవరు ఏం చేస్తారు?' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఇష్టారీతిన విధులకు ఎగనామం పెడుతున్నారు. అయితే సీడీపీవోలను చూసి కొన్నిచోట్ల వారి కిందిస్థాయి అధికారులు కూడా ఇదే పద్ధతిని పాటించడం పరిపాటిగా మారుతోంది. మరికొన్ని ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న సిబ్బంది, అధికారులు అయితే ఏకంగా పొరుగు జిల్లాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. అయితే ఐసీడీఎస్ అధికారుల తీరుపై ఇటీవల కలెక్టర్ సీరియస్ అయినప్పటికీ వారిలో పెద్దగా మార్పు కన్పించినట్లు లేదు.

నిర్లక్ష్యంగా వ్యవహరించే వాళ్లపై చర్యలు తీసుకుంటాం..

ఐసీడీఎస్‌లో సీడీపీవోలు, మరికొందరు అధికారులు రెగ్యులర్‌గా విధులకు హాజరుకావడంలేదనే ఫిర్యాదులు నా దృష్టికి కూడా వచ్చాయి. అయితే నేను కొత్తగా విధుల్లోకి వచ్చాను. గతంలో ఏం జరిగిందో, ఎలా జరిగిందో నాకు తెలియదు. అయితే ఇకపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాం. ప్రతి రోజూ ఒక ప్రాజెక్టును తనిఖీ చేస్తాం. జిల్లా అధికారులందరూ వెళ్లి అన్ని రికార్డులనూ తనిఖీలు చేస్తాం. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వాళ్లపై చర్యలు తీసుకుంటాం.

- వి.విజేత, డీడబ్ల్యూవో, భద్రాద్రి కొత్తగూడెం

బెదిరించేందుకు తీసుకెళ్లి చంపేశాడు..

గుణదీప్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

వివరాలు వెల్లడించిన డీఎస్పీ రెహమాన్

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రెహమాన్

కొత్తగూడెం క్రైం, మే 31: గతంలో జరిగిన గొడవను దృష్టిలో ఉంచుకొని, గుణదీప్ బలవంతంగా తీసుకెళ్లి వైన్‌షాపు వద్ద గొడవ పెట్టుకుని హత్య చేసినట్లు కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఈ శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం కూలీలైన్ ఏరియాకు చెందిన ఎల్లబోయిన గుణదీప్ (21) హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నాడు. ఇదిలా ఉండగా గుణదీప్ తన స్నేహితుడితో కలిసి పట్టణంలోని నిశా బార్‌లో గురువారం మద్యం తాగుతున్నారు. చుంచుపల్లి మండలం గాంధీకాలనీకి చెందిన తమ్మిశెట్టి కోటేశ్వరరావు ఆ సమయంలో అప్పటికే అక్కడ తన స్నేహితుడు గంగాధర్ వరప్రసాద్‌తో కలిసి మద్యం తాగుతున్నాడు. 20 రోజుల క్రితం ఎంజీ రోడ్డు వద్ద తమ్మిశెట్టికి కొందరితో వాగ్వాదం జరిగింది. ఈ గొడవలో గుణదీప్ ఉన్నాడని భావించి నిశా బార్‌లో మద్యం తాగే క్రమంలో పోస్టాఫీస్ సెంటర్‌కెళ్లి బీరు కొనుగోలు చేద్దామంటూ తన స్కూటీపై బలవంతంగా తీసుకెళ్లాడు. అక్కడ మద్యం కొన్నాక డబ్బులు లేకపోవడంతో గుణదీప్‌ని అడిగాడు. గుణదీప్ తన వద్ద ఫోన్‌పే లేదని తెలుపడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగి అది ఘర్షణకు దారి తీసింది. కోపంతో ఊగిపోయిన కోటేశ్వరరావు అప్పటికే మద్యం మత్తులో ఉన్న గుణదీప్‌పై విరుచుకుపడి దాడి చేసి పిడుగుద్దులు గుద్దాడు. స్పృహ కోల్పోయిన గుణదీప్‌ను చూసి కోటేశ్వరరావు తన ద్విచక్రవాహనంపై పారిపోయాడు. గుణదీప్‌ను ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. మృతుడి పెద్దనాన్న ఎల్లబోయిన రాజేశ్వరరావు ఫిర్యాదుతో వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. 24 గంటల్లోపే నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడు వినియోగించిన స్కూటీనీ సీజ్ చేశారు. కేసును త్వరగా ఛేదించిన వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

'సేవ(కు)ల'కు సలాం..!

సన్మాన గ్రహీతలతో ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, మే 31: పోలీసు శాఖలో పదవీ విరమణ పొందిన అధికారులను ఎస్పీ రోహిత్‌రాజు శుక్రవారం తన కార్యాలయంలో సన్మానించారు. జిల్లాలో స్పెషల్ బ్రాంచ్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న రామకృష్ణ, డీసీఆర్‌బీలో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న సదయ్య, డీఎస్పీ కార్యాలయంలో రైటర్ విధుల నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రామన్నలు పదవి విరమణ పొందిన సందర్భంగా వారిని ఎస్పీ రోహిత్‌రాజు సత్కరించారు. 40 ఏళ్లుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించి పదవీ విరమణ పొందిన సదరు ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం నిజాయితీగా పని చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప అనుభూతి అన్నారు. ఎస్సీ ఇన్‌స్పెక్టర్ మడిపెల్లి నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీస్

సన్మానిస్తున్న అధికారులు

అధికారుల సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాసరావు, సభ్యులు శ్రీనివాసరావు, జానీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి పర్సనల్ జీఎంకు..

కొత్తగూడెం సింగరేణి, మే 31: సింగరేణి పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో సుమారు 34 ఏళ్లు పనిచేసి ప్రస్తుతం జీఎం పర్సనల్ (ఐఆర్ అండ్ పీఎం)గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన హనుమంతరావును, జీఎం పర్సనల్ బీఆర్ దీక్షితులను అధికారులు శుక్రవారం జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారి కవితానాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల పీడీకి..

అశ్వారావుపేట, మే 31: స్థానిక వ్యవసాయ కళాశాల ఫిజికల్ డైరెక్టర్(పీడీ) రహమాన్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. కళాశాలలో జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆయనను అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు సత్కరించారు.

విత్తనాల కొనుగోళ్లపై అవగాహన అవసరం

విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏడీఏ వాసవీరాణి

తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, ఏవో వినయ్

టేకులపల్లి, మే 31: విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన అవసరమని ఇల్లెందు ఏడీఏ వాసవీరాణి అన్నారు. మండలంలోని బోడు పంచాయతీ కార్యాలయం వద్ద రైతులకు వివిధాంశాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. లైసెన్స్ ఉన్న షాపుల్లో మాత్రమే విత్తనాలను కొనాలని, కొన్నవాటికి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని చెప్పారు. అధిక దిగుబడి వస్తుందంటూ గ్రామాల్లోకి, ఇళ్ల వద్దకు వచ్చి విత్తనాలను అమ్మేందుకు మోసగాళ్లు ప్రయత్నిస్తుంటారని, వారితో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఇలా ఎవరైనా వచ్చినట్లయితే.. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు, పోలీసులకు వెంటనే తెలపాలని కోరారు. పచ్చిరొట్ట, జీలుగు విత్తనాలు బేతంపూడి సొసైటీలో అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. స్థానిక విత్తనాల షాపులను తనిఖీ చేశారు. ఏవో అన్నపూర్ణ, ఏఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీలు

చంద్రుగొండ, మే 31: స్థానిక విత్తన దుకాణాలను శుక్రవారం కొత్తగూడెం టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఏవో వినయ్ విస్తృతంగా తనిఖీ చేవారు. రికార్డులను, రసీదులను పరిశీలించారు. ప్రభుత్వ ఆనుమతులు లేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను టాస్క్‌ఫోర్స్ ఎస్సై రాజ్‌కుమార్ హెచ్చరించారు. ప్రతి విత్తన ప్యాకెట్‌కు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. కొనుగోళ్లు, అమ్మకాల వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ఏఈవోలు శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉత్తమ ఉద్యోగులు వీరే..

మణుగూరు టౌన్, మే 31: మణుగూరు ఏరియాలో విధులు నిర్వర్తిస్తూ పనిలో నిబద్ధతతో, అంకితభావంతో పనిచేస్తున్న మణుగూరు ఏరియా ఉద్యోగుల్లో అత్యుత్తమ ఉద్యోగిగా అమర్ల పూడి రామదాసు, డీవైఎస్ఈ (ఈఅండ్ఎం) పీకేఓసీ, ఉత్తమ ఉద్యోగిగా మనాది కృష్ణ హెడ్ ఓవర్‌మెన్ (మణుగూరు ఓసీ)ను ఎంపిక చేశామని ఏరియా అధికార ప్రతినిధి సలగల రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జరిగే ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అత్యుత్తమ ఉద్యోగికి కార్పొరేట్ కొత్తగూడెం సెంట్రల్ ఫంక్షన్‌లో సన్మానం, భద్రాద్రి స్టేడియంలో జరిగే ఉత్తమ ఉద్యోగిని సన్మానించనున్నట్లు తెలిపారు.

ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

భద్రాద్రి కొత్తగూడెం, మే 31 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కల సాకారం కోసం ఎంతోమంది తెలంగాణ రాష్ట్ర ప్రజలు, నాయకులు, ఉద్యోగులు ఐక్యంగా పోరాడారని గుర్తుచేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను ఉన్నతంగా అభివృద్ధి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తోందని అన్నారు.

తెలంగాణ ఆవిర్భావ ఏర్పాట్ల పరిశీలన

ఇల్లెందు రూరల్, మే 31: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇల్లెందులోని సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లో వేడుకల ఏర్పాట్లను, స్టాల్స్‌ను జీఎం జాన్ ఆనంద్ శుక్రవారం పరిశీలించారు. అధికారులు మోహన్‌రావు, రవికుమార్, సాయి స్వరూప్ పాల్గొన్నారు.

'ఫీజులను నియంత్రించాలి'

కొత్తగూడెం అర్బన్, మే 31: నిబంధనలకు విరుద్ధంగా కౌంటర్లు ఏర్పాటు చేసి బుక్స్, యూనీఫామ్, షూస్ విక్రయిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేశ్ కోరారు. కొత్తగూడెంలో శుక్రవారం సమావేశంలో ఆయన మాట్లాడారు.

'ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి'

కొత్తగూడెం టౌన్, మే 31: కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని, యారో ఏజెన్సీని రద్దు చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కోరారు. ప్రిన్సిపాల్, యారో ఏజెన్సీ కుమ్మక్కై జిల్లా మెడికల్ కాలేజీ, కొత్తగూడెం బీఎస్సీ నర్సింగ్ కాలేజీ, కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్, రామవరం మాతా శిశు సంరక్షణ కేంద్రం అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ పోస్టులన్నీ అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని కోరారు.

మహిళా కానిస్టేబుల్‌కు బంగారు పతకాలు

రత్నకుమారిని సత్కరిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, మే 31: హైదరాబాద్‌లో నిర్వహించిన క్రీడాపోటీల్లోని పలు విభాగాల్లో బంగారు పతకాలు సాధించిన జిల్లాకు చెందిన మహిళా కానిస్టేబుల్‌ను ఎస్పీ రోహిత్‌రాజు అభినందించారు. కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ రత్నకుమారి ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'పాన్ ఇండియా ఓపెన్ మీట్'లో 100 మీటర్లు, 400 మీటర్లు హర్డిల్స్ జంప్ విభాగాల్లో రాణించి బంగారు పతకాలు సాధించింది. ఈ మేరకు ఎస్పీ రోహిత్‌రాజు శుక్రవారం కానిస్టేబుల్ రత్నకుమారిని తన కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో మరెన్నో పతకాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ కాగితోజు శివప్రసాద్, పీఆర్‌వో దాములూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అద్దె వాహనంతో పరార్

భద్రాచలం, మే 31: ఆరుగురు ఆగంతకులు.. వాహనాన్ని అద్దెకు మాట్లాడుకుని, దానిని తీసుకుని పరారయ్యారు. భద్రాచలం పట్టణంలో జరిగిన ఇది ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని ఓ ప్రైవేట్ సత్రానికి ఈ నెల 15వ తేదీ రాత్రి ఆరుగురితో కూడిన కుటుంబం వచ్చింది. సత్రాల్లోగానీ, లాడ్జీల్లోగానీ రూము కావాలంటే తప్పనిసరిగా ఆధార్ కార్డ్ ఇవ్వాలి. ఆ సత్రం నిర్వాహకులు ఆధార్ కార్డులు ఇవ్వాలన్నారు. వేరే చోట ఉన్న తమ వాళ్ల లగేజీలో ఆ కార్డులు ఉన్నాయని, వారి ఫోన్ స్విచ్ ఆఫ్ ఉందని చెప్పి సత్రంలో చేరారు. తాము వేరే ప్రాంతానికి వెళ్లేందుకు అద్దె వాహనం కావాలని, మాట్లాడి పెట్టాలని సత్రం నిర్వాహకులను కోరారు. ఆ నిర్వాహకులు టవేరా వాహనాన్ని మాట్లాడి పెట్టారు. ఆ వాహనంతో యజమాని సత్రం వద్దకు వచ్చాడు. తాము ప్రయాణించే వాహనానికి ముందుగా పూజలు చేయించుకుంటామని ఆ కుటుంబం చెప్పింది. సరేనంటూ వారికి టవేరా యజమాని తాళం చెవి ఇచ్చేసి, ప్రయాణం పూర్తియిన తర్వాత సత్రం కౌంటర్ కీ ఇవ్వండని చెప్పి వెళ్లిపోయాడు. మరుసటి రోజు తెల్లవారుజామున ఆ కుటుంబం.. టవేరా వాహనంలో బయటకు వెళ్లి తిరిగి రాలేదు. వారి ఆధార్ కార్డులు లేకపోవడం, సత్రంలోని సీసీ కెమెరాలు కూడా పనిచేయకపోవడంతో ఆ వచ్చింది ఎవరన్నది తెలియడం లేదు. పోలీసులకు సత్రం యజమాని ఫిర్యాదు చేశారు.

పంచాయతీ ఆస్తుల రక్షణపై దృష్టి



డంప్ షెడ్డును పరిశీలిస్తున్న డీపీవో

అశ్వారావుపేట టౌన్, మే 31: పంచాయతీ ఆస్తుల పరిరక్షణపై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా పంచాయతీ అధికారి(డీపీవో)